అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

అదనపుకలె క్టర్‌కుపు ష్పగుచ్ఛంఅం దజేస్తున్నఅధి కారులు

నాగర్‌కర్నూల్, జనవరి 2 : అదనపు కలెక్టర్ సీతారామారావుకు మంగళవారం పలువురు జిల్లా ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తన ఛాంబర్‌లో పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగస్తులు కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమసేవలందించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కోసం వేగవంతమైన పనులు చేయాలని ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు తమ పరిధిలోకి వచ్చే అంశాలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఆర్డీఓలు రాంరెడ్డి, శ్రీనివాస్, సూపరింటెండెంట్లు కార్తీక్, జాకిర్‌అలీ, సీసీ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

కార్డియాక్ రోగుల పాలిట సంజీవని

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నాగర్‌కర్నూల్, జనవరి 2 : మరణాలకు దారితీసే ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌ల ఉదంతాలు పెరుగుతూనే ఉన్నాయని, నిపుణులు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) చేయడంలో, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడీ) కార్డియాక్ రోగుల పాలిట సంజీవన అని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక కేంద్రాల్లో పరికరాలు సమయంలో వైద్య సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మంగళవారం జిల్లావైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా లోని అన్ని ప్రాథమిక అరోగ్యకేంద్రాల వైద్యాధికారులకు ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడీ)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరణాలకు దారితీసే ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌ల ఉదంతాలు పెరుగుతూనే ఉన్నందున, నిపుణులు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీఆర్‌పీ చేయడంలో, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడీ) పరికరాలను జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏఈడీ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో ట్రైనర్ హేమప్రసాద్ ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడీ) పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రవినాయక్, కృష్ణ మోహన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కమిషనర్ పరామర్శ

కొల్లాపూర్,జనవరి 2:స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వాటర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న పరుశురాముడు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సొంటిరాజయ్య మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ బాలస్వామి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

లింగాల, జనవరి 2: మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఖుద్రతున్నిస్సా బేగం మైక్‌సెట్ బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం తాహెర్‌పాషా , పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, శ్రీనివాసులు,విజయలక్ష్మి,పద్మమ్మ,సూర్యనారాయణ,రామచంద్రం,ధరమ్‌సింగ్,షబానా బేగం పాల్గొన్నారు.

జడ్జికి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

కేక్‌కట్‌చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జిఆ ర్వీఎస్ఎస్‌మి థున్‌తే జ

కొల్లాపూర్, జనవరి 2: స్థానిక మున్సిప్ కోర్టులో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది న్యాయమూర్తుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి ఆర్వీఎస్ఎస్ మిథున్ తేజ,1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న, న్యాయవాదులు వసంతరెడ్డి,నాగరాజు,నిరంజన్,వీవీ శ్రీనివాస్‌రావు,ఉపేందర్, నజీరొద్దీన్, జేసీ కురుమయ్య, రాజేశ్, నళినిపాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ గాంధీస్మారకోన్నత పాఠశాలలో హెచ్ఎం శోభారాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సరవేడు కలు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT MISSING
నా క్లయింట్ సయ్యద్ సాజిద్ అలీ S/o సయ్యద్ జలీల్, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయ బడింది. మహబూబ్‌నగర్ ఆర్/ఓ తన పాస్‌పోర్ట్ నం. K2565850, తేది: 13/02/2012న జారీ చేయ బడింది. తేది: 25/11/2023న బ్రిచక్ర వాహనంలో మహబూబ్‌నగర్ నుండి జడ్చర్లకు ప్రయాణిస్తుండగా దారిలో పడిపోయినది, అతను ఎంత ప్రయత్నించినప్పటికీ పాస్‌పోర్ట్ కనుగొనబడలేదు. కావున ఎవరికైనా పాస్‌పోర్ట్ దొరికితే, దయచేసి దిగువ పేర్కొన్న చిరునామాకు తెలియజేయండి.
ఎస్. సజ్జాద్ అహ్మద్, న్యాయవాది
క్లాక్ టవర్, మహబూబ్ నగర్.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పథకాలఅమ లుకే ప్రజాపాలన

● ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జనవరి 2 : అభయహస్తం పేరిట ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకే ప్రజాపాలనను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిలార్‌పల్లి, మండలంలోని ఎలికట్టలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, కమిషనర్ అశ్రిత్‌కుమార్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 2 : ఆరు గ్యారెంటీలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని డీపీవో వెంకటేశ్వర్లు, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో మనోహర్ అన్నారు. మంగళవారం సోమశిల, సింగవట్నంలో నిర్వహించారు..

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్,జనవరి 2 : మండలంలోని చందాపూర్, సింగారం, అంకిరోనిపల్లి, కాన్యతండా,ఎద్దుమిట్టతండా, పెద్దతండాల్లో మంగళవారం గ్రామసభలు కొనసాగాయి. ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో వెంకటయ్య దరఖాస్తులను స్వీకరించారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 2 : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో రామయ్య,తాసీల్దార్ జమీల్, ఎంపీవో భరత్ దరఖాస్తులను స్వీకరించారు.

బిజినేపల్లిలో..

బిజినపల్లి, జనవరి 2 : మండలంలోని వడ్డేమాన్, పోలేపల్లి, వెలుగొండ, బోయాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, సర్పంచ్ సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 2 : మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. మండలంలో మంగళవారం నాలుగు గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 2: మండలంలోని మర్రిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలనలో అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ అరుణరెడ్డి పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, జనవరి 2: మండలంలోని అనంతవరం, జినుకుంట, పోలిశెట్టిపల్లి, రామాజిపల్లి గ్రామల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ సలీమొద్దీన్ దరఖాస్తులు స్వీకరించారు.

వెల్దండలో..

వెల్దండ జనవరి 2 : మండలంలోని లింగారెడ్డిపల్లి, సిలోనిబావితండా, గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ రవికుమార్ ఉన్నారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి, జనవరి 2: మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో మంగళవారం ఎంపీపీ మధు దరఖాస్తులను గ్రామస్తులకు అందజేశారు. ఎంపీడీవో భాస్కర్ ఉన్నారు.

శిలార్‌పల్లిలోద రఖాస్తులనుతీ సుకుంటున్నఎమ్మె ల్యేకశి రెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/ కల్వకుర్తి రూరల్‌జనవరి 2 : ఆరు గ్యారెంటీల అమలు కోసం సంక్షేమ పథకాలకు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకై ప్రజా పాలన కొనసాగుతుంది. మంగళవారం మున్సిపాలిటీలో అధికారులు అర్హులనుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎల్లికల్, పంజుగుల, ఎల్లికట్ట, ముకురాలనుంచి 2612 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో ఆంజనేయులు, తాసీల్దార్ ఇబ్రహీం తెలిపారు.

వంగూరులో..

వంగూరు, జనవరి 2 : ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజలు విధిగా దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీటీసీ కేవీన్‌రెడ్డి కోరారు. మంగళవారం వెంకటాపూర్, ఉమ్మాపూర్, మిట్టపదగోడు, ఉల్పరలో గ్రామసభల్లో దరఖాస్తు స్వీకరించారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 2 : మండలంలోని భలాన్‌పల్లి, చర్లతిరుమలాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో గంగమోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సర్పంచులు నరేందర్, అశోక్‌కుమార్, ఎంపీటీసీలు సుశిలమ్మ, ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 2: మండలంలోని కొండ్రావుపల్లి, నాగులపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా వెంకట్‌రాధ పాల్గొని అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 2: మండలంలోని గంట్రావుపల్లి, యాపట్ల, చెన్నపురావుపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

నాగర్‌కర్నూల్‌లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలనుప రిశీలిస్తున్న పోలీసులు

నాగర్‌కర్నూల్, జనవరి 2 : జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీసులు వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. నెంబర్ ప్లేట్‌లేని వాహనాలతోపాటు ట్యాంపరింగ్ చేసిన సీ.సీ కెమెరాల నుంచి సైతం తప్పించుకొని తిప్పుతున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిని, ట్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా చాలా మంది వాహనాలు నడుపుతున్నారని, డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్‌లు ఉండాలన్నారు. ఫ్యాన్సీ నెంబర్లకు సంబంధిత వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేశామన్నారు. తప్పుడు నెంబర్లతోనూ కొన్ని వాహనాలు తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా నెంబర్‌లేని వాహనాలను స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నామన్నారు. 103 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, వాటిని పూర్తిగా పరిశీలించి తిరిగి యజమానులకు అప్పగిస్తామన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 2 : వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాల వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉండాలని, స్పష్టంగా కనిపించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేటినుంచి వాహనాల స్పెషల్‌డ్రైవ్

ఊర్కొండ, జనవరి 2 : నేటినుంచి వాహనాల స్పెషల్‌డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తామని ఎస్సై లెనిన్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించి సీజ్‌చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపేవారిపై చర్యలుంటాయన్నారు.

నెంబర్ ప్లేట్లు తప్పనిసరి..

పెద్దకొత్తపల్లి, జనవరి 2: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం ఎస్సై రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్‌తో పాటు సంబంధిత కాగితాలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కళ్యాణ్, ఆంజనేయులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ అయోధ్యరాముడి అక్షింతలు

వెల్దండలో అక్షింతలను ఊరేగిస్తున్న నిర్వాహకులు

అచ్చంపేటటౌన్, జనవరి 2: అయోధ్య రాముడి అక్షింతలు ప్రతి ఇంటికి చేరాలనేదే తమ సంకల్పమని విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట ప్రఖండ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల కేంద్రాలకు శ్రీరాముడి పవిత్ర అక్షింతల కలశాలు చేరుకున్నాయన్నారు. అన్ని దేవాలయల కమిటీలు, ధార్మిక సంస్థలు, మహిళా సంస్థల ద్వారా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 2 : మండల కేంద్రంలో మంగళవారం అయోధ్య రామమందిరం అక్షింతల ఊరేగింపు యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మల్లేశ్‌కు టుంబస భ్యులనుప రామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, జనవరి 2: మండలంలోని గంట్రావుపల్లిలో ఇటీవల హత్యకు గురైన మల్లేశ్ కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యానికి గురైన సరోజ బాలస్వామి, నారాయణ వెళ్లి గ్రామానికి చెందిన నారాయణగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు అభిలాశ్‌రావు తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎడ్మ రాంచంద్రారెడ్డి

కల్వకుర్తి, జనవరి 2 : అండర్-14 విభాగంలో జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ జట్టుకు కల్వకుర్తికి చెందిన ఎడ్మ రాంచంద్రారెడ్డి ఎంపికయ్యాడు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం కొడుకైన రాంచంద్రారెడ్డి సేయింట్‌పాల్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 4 నుంచి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాజ్‌నందన్‌గాంలో జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల టోర్నమెంట్‌కు అండర్-14 విభాగంలో రాష్ట్రం నుంచి ఎడ్మ రాంచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నారు.

సమ్మె పిలుపుతో పెట్రోల్ బంకుల్లో రద్దీ

బంకుల్లో బారులుతీరిన వాహనదారులు

నాగర్‌కర్నూల్, జనవరి 2 : ఆయిల్ ట్యాం కర్ల యజమాను ల సమ్మె చేస్తారన్న విషయం తో బంకులు మూసుకుంటాయన్న సమాచారంతో జిల్లా కేంద్రంతోపాటు మం డల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోని పెట్రోల్‌బంక్‌లు రద్దీగా మారాయి. రెండు రోజుల సమ్మె కు ట్యాంకర్ల యజమానులు పిలుపునిచ్చారు. దీంతో మంగళవారం సాయం త్రం బంకులకు ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్లర్లు, ఇతర వాహనాలు డీజిల్, పెట్రోల్ పోయించుకునేందుకు బారులు తీరారు. సమ్మె విరమించారన్న విషయం తెలియక సాయంత్రం పొద్దుపోయే దాకా బంక్‌ల ముందు వాహనాలు బారులు తీరాయి.

క్రైం న్యూస్

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి.. మరొకరికి గాయాలు

బాల్‌రాజు

వెల్దండ, జనవరి 2 : విద్యుత్‌షాక్‌తో ఒకరు మృతి చెంది, మరొకరికి గాయాలైన ఘటన మండలంలోని లింగారెడ్డిపల్లిలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మల్లెపల్లి బాలరాజు (28) ఎల్‌అండ్‌టీ కంపెనీలో ఇంటర్‌నెట్ ఫైబర్‌కేబుల్‌ను అమర్చేందుకు పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం పూర్వపు వెల్దండ మండలం జూపల్లి -లింగారెడ్డిపల్లి గ్రామాల మధ్య కేబుల్ కట్టేందుకు స్తంభం పాతుతుండగా ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ వైర్లకు తగలడంతో బాల్‌రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే పనిచేస్తున్న గోరటి సుధాకర్‌కు గాయాలయ్యాయి. దీంతో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి భార్య, భాగ్యమ్మ, ఒక కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చారకొండ పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా, ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

వంగూరు, జనవరి 2 : వరకట్న వేదింపుతో వివాహిత ఉరేసుకొని ఆత్మహ త్య చేసుకున్న ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై కురుమూర్తి కథనం ప్రకారం.. వంగూరుకు చెందిన మహేశ్ వనపర్తి జిల్లా కుమ్మరోనిపల్లికి చెందిన ఉషశ్రీ(26), మూడేండ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. గత ఏడాది కాలంగా భర్త మరింత కట్నం తీసుకురావాలని నిత్యం వేదించేవాడు. దీంతో భర్త బయటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి ఒక కుతూరు ఉన్నది. మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉషశ్రీ(ఫైల్)

చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

కల్వకుర్తి రూరల్, జనవరి 2 : కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ (51) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానాలో మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తూడుకుర్తికి చెందిన శ్రీనివాసులు కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించేవాడని సోమవారం రాత్రి విధులకు హాజరై కిందపడడంతో గమనించిన పోలీస్ సిబ్బంది అతడిని కల్వకుర్తిలో ప్రథమ చికిత్స చేయించి వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌కు తరలించగా అక్కడ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడి శ్రీనివాసులుకు భార్య ఒక కూతురు ఉన్నారు.

మహిళలకు ఉపాధితో సాధికారత సాధ్యం

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 2 : మహిళలు సాధికారత సాధించేందకు స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలని, మహిళలు ఆ దిశగా పయనించాలని సాయిప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు మురళి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో ఇటీవల ఉపాధి శిక్షణ అనంతరం మహిళలకు శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాధవిలత, నాగజ్యోతి, శంకరయ్య పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

ఊర్కొండ, జనవరి 2 : మండలంలోని రాచాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయస్వామి అలయంలో ధ్వజస్తంభాలకు మంగళవారం వేదపండితులచే పూజలు నిర్వహించారు. అంతకుముందు అలయంలో కలశ పూజలు చేశారు. పూజల్లో మాజీ ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అవన్న పాల్గొన్నారు.

యువజన సంఘం కమిటీ ఎన్నిక

వెల్దండ, జనవరి 2 : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో యువశక్తి యువజన సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్, ఉపాధ్యక్షుడిగా సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా పబ్బు గణేశ్‌గౌడ్ ,కోశాధికారిగా శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శులుగా శివకుమార్, అశోక్‌కుమార్, వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వరికుప్పల కొడల్, ప్రధాన కార్యదర్శిగా మధుతో పాటు గౌరవఅధ్యక్షులుగా నెంటరాజు, ప్రసాద్‌చారిలను ఎన్నుకున్నారు.

అధికారులకు సన్మానం

వెల్దండ, జనవరి 2 : మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన ముదిరాజు సంఘం మండల కోశాధికారి గొడుగు చంద్రయ్య మండల అధికారులను సన్మానించారు. మంగళవారం సీఐ సోమ నర్సయ్య, ఎస్సై శ్రీనివాస్, డీటీ శ్రీనివాస్, జర్నలిస్టులను ఆయన పూలమాల శాలువలతో సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్లకు దరఖాస్తులు

చారకొండ, జనవరి 2 : మండలంలో గీత కార్మికుల సొసైటీ సంఘంలో అర్హులైన కార్మికులు పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొలచింతపల్లికి బస్సుసౌకర్యం

కొల్లాపూర్, జనవరి 2:మండలంలోని మొలచింతపల్లి గ్రామానికి